క్లుప్తంగా

చురుగ్గా చెత్త సేకరణ పనులు



పుట్లూరు రోడ్డులో చెత్తను సేకరిస్తున్న కూలీలు

తాడిపత్రి అర్బన్: చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ వార్డుల్లో చెత్త సేకరణ కార్యక్రమాన్ని చురుగ్గా సాగింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన సొంత డబ్బుతో దాదాపు 80 మంది తాత్కాలిక కూలీలను ఏర్పాటు చేసి 35 ట్రాక్టర్లతో చెత్త సేకరణ పనులకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పుట్లూరు రోడ్డు, యల్లనూరు రోడ్డు, నందలపాడు, సంజీవ నగర్, ఏటిగడ్డపాలెం, శ్రీరాములపేట, నంద్యాల రోడ్డు, పాతకోట, సీపీఐ కాలనీ, చేనేత కాలనీల్లో చెత్త సేకరణ చేపట్టారు. అంతేకాకుండా కొంత మంది కూలీలు ట్రాక్టర్లలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రౌడీషీటర్ల బైండోవర్

యల్లనూరు: మండలంలోని పలు గ్రామాల్లోని 9 మంది రౌడీషీటర్లను డిప్యూటీ తహసీల్దారు శ్వేత సమక్షంలో బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గతంలో నేర చరిత్ర కల్గిన వ్యక్తులు గొడవల జోలికి వెళ్లకుండా బైండోవర్ చేశామన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓలు మస్తానప్ప, సుబ్బరాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, హనుమాన్ స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు, విద్యారణ్య స్కూల్ కరస్పాండెంట్ మంజుల వెంకటేష్, సాక్షర లిటిల్ ఏంజెల్ స్కూల్ చైర్మన్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలవాలని పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

పెద్దవడుగూరు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలో రావాలని కోరుతూ శుక్రవారం రాంపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ధనాంజనేయులు, సూర్యనారాయణ పాదయాత్ర చేపట్టారు. రాంపురం నుంచి కసాపురం ఆంజినేయస్వామి ఆలయం వరకూ పాదయాత్ర చేస్తున్నట్లు వారు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్‌సీపీ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిందన్నారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని మొక్కులు చెల్లిస్తామని తెలిపారు.

నీలమణి సాలీడు పురుగులను రక్షించాలి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లో శుక్రవారం నీలమణి సాలీడు పురుగులను రక్షించాలని కోరుతూ రైల్వే అధికారులు, కార్మికులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీజిల్ షెడ్ వద్ద సీనియర్ డీఎంఈ రమేష్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఎం సుంకన్న, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ మనోజ్, ప్రభుదాస్, డాక్టర్ లక్ష్మి ప్రసన్న, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పామిడి: మండలవ్యాప్తంగా ఉన్న 52 పోలింగ్‌కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ ఆర్‌వీ సునితబాయి తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలింగ్‌కేంద్రాల్లోని సౌకర్యాలపై ఆరా తీశారు. ఆమె వెంట వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభ

పుట్లూరు: కందికాపుల పంచాయతీ పరిధిలో 2024లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళిక తయారీ కోసం శుక్రవారం సర్పంచ్ శివరామయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో చేపట్టాల్సిన పనులను ఎంపిక చేశారు. పంచాయతీ కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.3 వేల పింఛన్ చరిత్రాత్మకం





పామిడిలో పింఛన్‌దారులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, కార్యక్రమానికి హాజరైన జనం



యల్లనూరులో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

• ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెంచడం దేశంలోనే చరిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కోరారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కొత్తగా మంజూరైన 224 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన మాట మేరకు రూ.3వేలకు పింఛన్ పెంచారని గుర్తు చేశారు. వైఎస్సార్ చేయూత, పింఛన్లు, రైతుభరోసా, చేదోడు, నేతన్ననేస్తం, వాహనమిత్ర, ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి ఎన్నో బృహత్తర పథకాలతో సీఎం జగన్‌ను ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆరోగ్యశ్రీ కింద మెరుగైన రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలకు ఏ ఒక్క మేలు చేయని మాజీ సీఎం చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మోసపూరిత హామీలను ప్రజలను నమ్మేస్థితిలో లేరన్నారు. ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి సహకరించండి

అంగన్‌వాడీల విషయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారని ఎమ్మెల్యే వైవీఆర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద అంగన్‌వాడీ శిబిరానికి హాజరైన ఎమ్మెల్యే అంగన్‌వాడీలతో మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లల భవిష్యత్ దృష్ట్యా సమ్మె విరమించి విధుల్లో చేరాలని ఎమ్మెల్యే కోరారు.

అట్టహాసంగా పింఛన్ల పంపిణీ

యల్లనూరు: మండలానికి 120 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ, ఎంపీపీ గంగాదేవి, ఎంపీపీ–2 రంగయ్య, ఎంపీటీసీ తిమోతి, సర్పంచు పెద్ద ఓబులమ్మ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలు చేస్తానని చెప్పి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని జెడ్పీటీసీ అన్నారు. ఎంపీడీఓ వీరరాజు, ఈఓఆర్డీ విజయశేఖర్ నాయుడు, ఏఓ రామచంద్రారెడ్డి, పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పసులూరులో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చీమలవాగుపల్లి, నరసాపురం, పసలూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. చీమలవాగుపల్లిలోని హెల్త్ సెంటర్, నరసాపురం, పసలూరు గ్రామాల్లోని సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ సెంటర్లను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పభుత్వ సేవలు అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి సిఫారుసులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలుపొందించాలని గ్రామస్తులను ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామి రెడ్డి (రామయ్య) వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, జిల్లా పార్లమెంట్ జనరల్ సెక్రటరీ రవిప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ టీయూసీ జిల్లా జాయింట్ సెక్రటరీ పురుషోత్తం, సర్పంచు వీకే సుమతి, ఎంపీటీసీలు నాగవేణి, శంకరయ్య, స్థానిక నేతలు రంగేశ్వర్‌రెడ్డి, రామాంజులరెడ్డి, రామచంద్ర (కాశీ), గంగిరెడ్డి, మహేష్‌రెడ్డి, రాంబాబు, సింగిల్ విండో అధ్యక్షుడు అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక పింఛన్ల పంపిణీ

యాడికి: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సామాజిక పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మీనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

పెద్దవడుగూరు: ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫంక్షన్ హాల్‌లో శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సామాజిక పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, బీసీ విభాగం నేత వెంకటస్వామిగౌడ్ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పెద్దపప్పూరు: మండలంలోని జూటూరులో శుక్రవారం సాయంత్రం లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ కలహాలతో విష ద్రావకం తాగాడు. స్థానికులు గమనించి అతడిని తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 2, 4, 11, 23, 30, 34 వార్డుల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ మైమూన్ పరిశీలించారు. సంక్రాంతి విశిష్టత, ప్రభుత్వ పథకాలు, సందేశాత్మక ముగ్గులు వేసిన మహిళలను విజేతలుగా ఎంపిక చేశారు. కౌన్సిలర్లు మెహరున్నీసా, జింకల సుజాత, విజయలక్ష్మి,నీలావతి,చాముండేశ్వరి, సుమోబాషా, మాజీ చైర్మన్ రామాంజినేయులు, మాజీ టౌన్ కన్వీనర్ ఎద్దుల శంకర్ పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్రకు తరలిరండి

పామిడి: గుంతకల్లులో ఈనెల 9న తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రకు మండలం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పెద్దసంఖ్యలో తరలిరావాలని వై.వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బస్సుయాత్ర నిర్వహణపై వైఎస్సార్‌సీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులం, మతం, పార్టీ అన్న బేధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వర్తింపజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని విషయాల్లో జగనన్న ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఏ ఒక్క మేలు చేయని టీడీపీ, ఆపార్టీకి వంతుపాడుతున్న జనసేనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. బస్సుయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, ఓసీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మెత లక్ష్మి, అడ్వొకేట్ దత్తు, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు పెమ్మక చెన్నకేశవ రెడ్డి, గౌరప్ప, సీనియర్ నాయకులు ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, బీకే అన్వర్‌ఖాన్, రజాక్‌వలి, అబుసాలేహా, బోయ రామచంద్ర, అనుంపల్లి సూరి, జీ రాజశేఖర్ రావు, టీటీ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు డీసీ ముత్యాల్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్, నక్కా ఓబులేసు, శీనా, ఆది, రమణారెడ్డి, చుక్కలూరు రామచంద్రారెడ్డి, మనోహర్‌రెడ్డి, బోయ రమణ, పుంజా నగేష్‌యాదవ్, హరినాథ్‌రెడ్డి, ఎల్లప్ప, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: పామిడిని నగర పంచాయతీ నుంచి పంచాయతీగా మార్చి పన్నుల భారం తగ్గించామని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఇంటిపన్నుల అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీకి ఏమాత్రం అర్హతలేని పామిడిని కొందరు తమ రాజకీయ లబ్ధి కోసం నగర పంచాయతీగా చేయడంతో ప్రజలపై ఇంటిపన్నుల రూపంలో తీవ్రభారం పడిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నగర పంచాయతీ నుంచి గ్రామపంచాయతీగా డిమోట్ చేస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. తద్వారా ప్రజలకు 70 శాతం పన్నుల భారం తగ్గిందన్నారు. రూ.6 కోట్లతో గతంలో ఎన్నడూ లేని విధంగా పామిడిలో అభివృద్ధి జరిగిందన్నారు. రూ.3.15 కోట్లతో పామిడి–కల్లూరు పెన్నావంతెనను పునరుద్ధరించామన్నారు. రూ.6 కోట్లతో కమూయనిటీ ఆసుపత్రిని నిర్మించామని తెలిపారు. త్వరలో మరో రూ.5 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

12 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ

తాడిపత్రి అర్బన్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రాకేష్‌రెడ్డి, శివకుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలను నిర్వహిస్తామని, విన్నర్స్‌కు రూ.లక్ష, రన్నర్స్‌కు రూ.35,000 నగదు బహుమతులను అందజేస్తామని పేర్కొన్నారు. టోర్నీలో పాల్గొనే జట్లు ఈనెల 10లోపు రూ.1500 చెల్లించి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. వివరాలకు రాకేష్‌రెడ్డి 7032084121, శివకుమార్‌రెడ్డి 9177238418 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

క్రీడా పోటీల్లో సేవాగఢ్ విద్యార్థుల ప్రతిభ

గుత్తి రూరల్: తిరుపతి జిల్లా రేణిగుంటలో జరిగిన క్రీడా పోటీల్లో మండలంలోని సేవాగఢ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. నాలుగు జోన్ల క్రీడా పోటీలలో వివిధ అంశాల్లో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. వాలీబాల్, చెస్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడలలో గురుకుల విద్యార్థులు మొదటి స్థానం సాధించి బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన గురుకుల విద్యార్థులను ప్రిన్స్‌పాల్ ఆదినారాయణ రెడ్డి శుక్రవారం గురుకులంలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గుత్తి రూరల్: బసినేపల్లి శివారులో జిల్లా సరిహద్దు వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ నబీరసూల్ తెలిపిన వివరాలు.. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రామలింగాయపల్లికి చెందిన తిరుపాలమ్మ అనే మహిళ గ్రామంలో అక్రమంగా మద్యం, నాటుసారా విక్రయించేది. ఈ క్రమంలో బెంగళూరు నగరంలో 375 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు కొనుగోలు చేసి నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌లో శుక్రవారం వేకువజామున గుత్తి రైల్వే స్టేషన్‌లో రైలు దిగింది. అక్కడి నుంచి ఆటోలో రామలింగాయపల్లికి కర్ణాటక మద్యం తరలిస్తున్నట్లు ఎస్ఐ నబీరసూల్‌కు సమాచారం అందింది. ఎస్ఐ సిబ్బందితో కలసి బసినేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆటోలో తరలిస్తున్న సుమారు రూ.40 వేల విలువ చేసే మద్యం టెట్రా ప్యాకెట్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. తిరపాలమ్మపై కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ నాగమాణిక్యం, కానిస్టేబుల్ చంద్రశేఖర్, హోంగార్డులు సర్దార్, బొజ్జన్న పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గ్రామస్తులతో మాట్లాడుతున్న యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దపొడమల గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమానికి వైఎస్సార్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదల అభివృద్ధి చెందాలంటే మరోసారి జగనన్న సీఎంగా కొనసాగాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా కొనసాగించుకుందామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, నాయకులు మోహన్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, సుధాకర్, హరికృష్ణారెడ్డి, ఆదినారాయణ, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి భరోసా



కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహిస్తున్న నాయకులు

గుత్తి: ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించారని వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం ఐటీ వింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సుమారు 3 వేల పై చిలుకు రోగాలకు ఉచితంగా వైద్యం అందేలా ఆరోగ్యశ్రీలో చేర్చారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, మహాలింగ, కోటేశ్వరరావు, గుత్తి కోట గైడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’ పేదలకు వరం



పామిడి మండలం పొళ్యంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు



పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడులో రోగులకు రక్తపరీక్ష చేస్తున్న దృశ్యం



రోగులను పరిశీలిస్తున్న వైద్య బృందం సభ్యులు

యల్లనూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంలాంటిదని సర్పంచు వనం శారద అన్నారు. శుక్రవారం నిట్టూరులో ఏర్పాటు చేసిన రెండోవిడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. దాదాపు 315 మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై రోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ గంగాదేవి అన్నారు. సచివాలయాల మండల కన్వీనరు ప్రభాకర్‌రెడ్డి, వేములపల్లి సర్పంచు అశోక్‌కుమార్‌రెడ్డి, ఉప సర్పంచు ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ వీరరాజు, వైద్యులు లోకేష్, శివసాయి, ఆప్తమాలజీ అసిస్టెంట్ ప్రసాద్, ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు, సీహెచ్ఓ మధుకుమార్, సూపర్‌వైజర్ హాజీవలి, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నట్లు బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యులు ప్రవీణ్‌కుమార్, దేవేంద్రనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపేటలో సచివాలయం వద్ద జగనన్న సురక్ష–2 శిబిరాన్ని ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు ప్రారంభించారు. బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యులు సిబ్బందితో కలసి సురక్ష కార్యక్రమానికి వచ్చిన వారికి వైద్య, కంటి పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ గురుమస్తాన్, కార్యదర్శి ప్రవీణ్, వైద్య సిబ్బంది జఫ్రుల్లా, ఆంజనేయులు పాల్గొన్నారు.

పామిడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదల ఆరోగ్యానికి భరోసా లభించిందని వైఎస్సార్‌సీపీ మండల రూరల్ కన్వీనర్ కే నారాయణరెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పొళ్యం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈసందర్భంగా వైద్యనిపుణులు తస్లీమ్‌బేగం, నితిన్, సుధాకర్ 500 మందికి వివిధ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఏడుగురిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. డీపీఎంఓ డాక్టర్ రవికుమార్ పర్యవేక్షించారు. ఈఓఆర్డీ బీవీ శశికళ, ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శిరివరంలో ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు: రాష్ట్రంలోని ప్రజలందిరికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, క్రిష్టిపాడు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యుడు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం క్రిష్టిపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోగులకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటు మందులను పంపిణీ చేశారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

గుంతకల్లు రూరల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బీవీ మాధవి, ఎంపీడీఓ వెంకటరమణప్ప పేర్కొన్నారు. శుక్రవారం నెలగొండ, నాగసముద్రం గ్రామాల్లో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నిపుణులైన వైద్య బృందం ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి గ్రామంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవిశంకర్, కన్వీనర్ డాక్టర్ సాయి ప్రశాంత్, డాక్టర్ జయవర్ధన్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ ఇంతియాజ్ తదితర వైద్య బృందం సభ్యుల పర్యవేక్షణలో ఉన్నత వైద్యం అవసరమైన వారిని జిల్లా కేంద్రం, శస్త్ర చికిత్సలు అవసరం అయిన వారిని ఆరోగ్య శ్రీ కింద ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయడంతో పాటు. మిగిలిన వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.

గార్లదిన్నె: శిరివరం గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు 402 మందికి వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి ఓబులు పరిశీలించారు. కార్యక్రమంలో,ఎంపీడీఓ విజయభాస్కర్, స్పెషల్ డాక్టర్లు, పీహెచ్‌సీ డాక్టర్లు, గ్రామ సర్పంచు జగన్నాథ, పీహెచ్‌సీ డాక్టర్ మంజుల, సీహెచ్ఓ లోక్‌నాథ్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.